# భౌతికశాస్త్ర బోధనా పద్ధతులు

1) అన్వేషణ పద్ధతి , 2) ఆగమన, నిగమన ఉపగమం, 3) సైంటిఫిక్(శాస్త్రీయపద్ధతి), 4) CAI, CAL పద్ధతి, 5) ఉపన్యాస పద్ధతి, 6) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి, 7) సూక్ష్మ బోధన, 8) బృందబోధన పద్ధతి, 9) చారిత్రక పద్ధతి, 10) ప్రాజెక్టు పద్ధతి, 11) ప్రయోగశాల పద్ధతి, 12) సమస్యా పరిష్కార పద్ధతి

1. బోధనాభ్యసన ప్రక్రియలో లక్ష్యాలను సాధించడానికి ఉపాధ్యాయుడికి ఎంతో ఉపయోగపడేవి ?

జ. బోధనా పద్ధతులు

2. కమ్యూనికేషన్ అనేది ఏ భాషా పదం?

జ. ఇంగ్లిష్

3. కమ్యూనిస్ అనేది ఏ భాషా పదం?

జ. లాటిన్

4. లాటిన్‌లో కమ్యూనిస్ అంటే?

జ. కామన్ అని అర్థం

5. పరస్పర భావాలను పంచుకునే విధానమే కమ్యూనికేషన్ అని నిర్వచించింది?

జ. జాన్ డ్యూయీ

6. భావ ప్రసార ప్రక్రియలోని అంశాలు?

జ. సందేశకుడు → సందేశం → మాధ్యమం → గ్రహీత

7. తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియకు అతి ముఖ్యమైంది?

జ. సమర్థవంతమైన భావ ప్రసారం

8. బోధనాభ్యసన ప్రక్రియకు మూలాధారాలు?

జ. చర్య, పరస్పర చర్య, పునశ్చరణం

9. బోధన అనేది ఉపాధ్యాయుడు - విద్యార్థుల మధ్య జరిగే పరస్పర చర్యా ప్రక్రియ అని పేర్కొన్నది?

జ. ఎడ్మండ్ ఎమిడన్

SAKSHI

10. బోధన అనేది ఎక్కువ పరిణతి చెందిన, తక్కువ పరిణతి చెందిన మూర్తిమత్వాల మధ్య సన్నిహిత సబంధం ఏర్పరచడం ద్వారా తర్వాత వారిలో విద్యను అభివృద్ధి పరిచే ప్రణాళిక అని నిర్వచించింది?

జ. హెచ్ సీ మోరిసన్

11. బోధన ఓ పరస్పర చర్యా ప్రక్రియ అని నిర్వచించింది?

జ. ఎ. ఫ్లాండర్స్

12. వ్యక్తుల పరస్పర సంబంధాల ద్వారా అభ్యసనాన్ని కలిగించే చర్యల వ్యవస్థే బోధన అన్నది?

జ. బీఓ స్మిత్

13. బోధన అనేది ఓ ?

జ. ఉద్దేశ పూర్వకమైన క్రియ

14. బోధనా లక్ష్యాలు?

జ. అభ్యాసకులు పరిపూర్ణంగా అవగాహన పొందడానికి
అంతర్గత, బాహ్య అనుభావాల మధ్య సామరస్యం తీసుకురావడం
ఆలోచన పరులుగా చేయడం సృజనాత్మకతను పెంపొందించడం

15. బోధనకు ముందుగా ఉపాధ్యాయుడు- విద్యార్థులు ప్రవేశ ప్రవర్తనను వేటి ద్వారా తెలుసుకొని పాఠ్యాంశ విషయాన్ని విశ్లేషించి తార్కిక క్రమంలో అమర్చుకోవాలి?

జ. లోపనిర్ధారణ విధులు

16. విద్యార్థి ప్రవర్తనలో కోరుకున్న మార్పు తీసుకురావడానికి ప్లాన్ చేసుకున్న బోధన పరిపుష్టి విధానాలను ఏ దశలో అమలుపరచాలి?

జ. నిర్ణయాత్మక విధులు

17. బోదనా పర్యాయాలు?

జ. నిబంధనం శిక్షణ ఉపదేశం సిద్ధాంతీకరించడం

18. బోధనలో అతి తక్కువ స్థాయికి చెందింది?

జ. శిక్షణ

19. బోధనలో ఉన్నత స్థాయికి చెందింది?

జ. శిక్షణ

20. బోధనలో ఉన్నత స్థాయికి చెందింది?

జ. ఉపదేశం

21. జ్ఞానం, సమాచారం అందజేయడానికి ఉపయోగపడేది?

జ. ఉపదేశం

22. బోధనలో దేనికి ఉన్నత స్థాయి జ్ఞానం, వివేచన అవసరం?

జ. సిద్ధాంతీకరణ

23. బోధనా స్థాయిలు ఎన్ని రకాలుగా విభజించొచ్చు?

జ. 3. 1) స్మృతి స్థాయి బోధన 2) అవగాహన స్థాయి బోధన 3) పర్యాలోచక స్థాయి బోధన

24. స్మృతి స్థాయి బోధనా నమూనాను ఎవరు రూపొందించారు?

జ. జే ఎఫ్ హెర్బార్ట్

25. కేవలం జ్ఞాపకం ఆధారంగా విషయాన్ని గుర్తించుకునేలా చేసే బోధన?

జ. స్మృతి స్థాయి బోధన

26. స్మృతిస్థాయి బోధనకు మరో పేరు?

జ. హెర్బార్ట్ నమూనా

27. విద్యార్థులు ఎక్కాలు నేర్చుకునే బోధనా స్థాయి?

జ. స్మృతిస్థాయి బోధన

28. అవగాహన స్థాయి బోధనను ఎవరు రూపొందించారు?

జ. హెచ్‌సీ మోరిసన్

29. అవగాహన అంటే?

జ. భావాన్ని గ్రహించడం

30. అవగాహన స్థాయి బోధన – సూచనలు?

జ. సోపానాలను క్రమపద్ధతి పాటించాలి ఉపాధ్యాయుడు బోధనలో వ్యక్తిగతంగా ఇమిడిపోవాలి

31. పర్యాలోచక స్థాయి బోధనను ప్రతిపాదించినవారు?

జ. హంట్

32. ఏ స్థాయి బోధనలో సమస్య కేంద్రంగా ఉంటుంది?

జ. పర్యాలోచక స్థాయి

33. లాటిన్ భాషలో పద్ధతి అంటే?

జ. విధం లేదా మార్గం

SAKSHI

34. పర్యాలోచకస్థాయి బోధనలోని ముఖ్య ఉద్దేశాలు?

జ. - అభ్యసనకు ఆలోచించి సమస్యనుంచి యదార్థాలు, సాధారణీకరణాలను ఆవిష్కరిస్తారు

- సహజ ఆలోచన ప్రేరేపించడం

- సమస్యా పరిష్కార మార్గాలు పెంపొందించడం     సృజనాత్మకతను అభివృద్ధి చేయడం

35. పర్యాలోచక స్థాయి బోధనలోని సూచనలు?

జ. - విద్యార్థి సమస్యను గుర్తించేట్లు ఉండాలి

- విద్యార్థి సమస్యలో నిమగ్నమయ్యేట్లు అతని కాంక్ష స్థాయిని పెంచాలి

- ఆలోచనా శక్తిని రేకెత్తించే లాంటి సమస్యలను సృష్టించాలి

- తరగతి గదిలో ప్రజాసామ్య వాతావరణం ఉండాలి

36. బోధనా పద్ధతి అంటే?

జ. ఉపాధ్యాయుడు, విద్యార్థికి శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించే పద్ధతి

37. బోధనా పద్ధతి ఓ?

జ. క్రమబద్ధమైన, యోగ్యతా క్రమమైన ప్రక్రియ

38. ఏ పద్ధతిలో విద్యార్థులు స్తబ్దులుగా ఉండి జ్ఞానాన్ని గ్రహిస్తూ ఉంటారు?

జ. ఉపాధ్యాయ కేంద్రక పద్ధతి

39. ఉపాధ్యాయ కేంద్రక పద్ధతిలో బోధనా వాతావరణం ఎలా ఉంటుంది?

జ. సంప్రదాయ సిద్ధంగా

40. చేస్తూ నేర్చుకోవడం, ఆచరణ ద్వారా అభ్యసనం అనే సూత్రం ఏర్పడ్డ బోధనా పద్ధతులు?

జ. విద్యార్థి కేంద్రీకృత పద్ధతులు

41. ఏ పద్ధతిలో విద్యార్థులు జ్ఞాపకానికి కాక సామర్థ్యాల అభివృద్ధికి ప్రాముఖ్యం ఇస్తారు?

జ. విద్యార్థి కేంద్రీకృత పద్ధతులు

42. 1986 జాతీయ విద్యా విధానం ప్రకారం తరగతి గదిలో బోధనా విధానం ఎలా ఉండాలని సూచించింది?

జ. శిశు కేంద్ర/ అభ్యాసి కేంద్రీకృత పద్ధతి

43. విద్యార్థి కేంద్రీకృత బోధనా పద్ధతుల్లో ఉపాధ్యాయుని పాత్ర?

జ. మార్గదర్శి లేదా సహాయకుడు

44. ఉపాధ్యాయ కేంద్రీకృత పద్ధతులు?

జ. ఉపన్యాస పద్ధతి     ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి     చారిత్రక పద్ధతి

45. ఉపాధ్యాయుడు పాఠం ద్వారా సాధించాల్సిన లక్ష్యాలను సాధించడానికి అనుసరించే ప్రక్రియ?

జ. బోధనా పద్ధతి

46. ముఖతః విషయ పరిజ్ఞానాన్ని బోధించే పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

47. ఏ బోధనా పద్ధతిలో తరగతిలో ఉన్న విద్యార్థులందరినీ ఒకే ప్రమాణంగా తీసుకుంటారు?

జ. ఉపన్యాస పద్ధతి

48. ఉపన్యాస పద్ధతి సోపానాలు?

జ. – ఉపన్యాసం చేయాల్సిన అంశాన్ని గుర్తించి విస్తారంగా చదవాలి

– ఉపన్యాసం ఆసక్తికరంగా చేయడానికి చిన్న కథలు, చమత్కారాలను ఎన్నుకోవాలి

– వివరాలను ఓ వరుస క్రమంలో రాసుకోవాలి

49. ఉపన్యాస పద్ధతి ఉపయోగించదగిన సందర్భాలు?

జ. – తక్కువ కాలవ్యవధిలో ఎక్కువ అంశాలను చెప్పడానికి

– తక్కువ కాలవ్యవధిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు చెప్పడానికి

– శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలను వివరించడానికి – కొత్త పాఠం ప్రారంభించడానికి

50. పొదుపైన బోధనా పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

51. ఏ పద్ధతిలో విద్యార్థులు మందకొండిగా ఉంటారు?

జ. ఉపన్యాస పద్ధతి

52. ఉపన్యాస పద్ధతిని ఎలా మెరుగుపర్చుకోవచ్చు?

జ. – శ్రవణ, దృశ్య బోధనోపకరణాలు వాడాలి

– విద్యార్థులకు సందేహాలను తీర్చుకోవడానికి అవకాశమివ్వాలి

– విద్యార్థులను బోధనాభ్యసన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి

– బోర్డు మీద ముఖ్యమైన అంశాలను రాయాలి

53. ఎక్కువ మంది విద్యార్థులు తరగతి గదిలో ఉన్నప్పుడు ఆమ్లాలు, క్షారాలు అనే పాఠాన్ని ఏ పద్ధతిలో బోధించాలి?

జ. ప్రయోగశాల పద్ధతి

54. మంచి ప్రవర్తన, అలవాట్లు దేని ద్వారా కలుగజేయవచ్చు?

జ. శిక్షణ

SAKSHI

55. మంచి బోధన చక్కటి భావ ప్రసారం రెండు ఒక్కటే, మంచి ఉపాధ్యాయులు గొప్ప కమ్యూనికేటర్‌లు అలాగే స్పష్టంగా కమ్యూనికేట్ చేయగలవాడే సమర్థవంతమైన ఉపాధ్యాయుడు అని పేర్కొన్నవారు?

జ. ఆర్ఈడీ కీఫర్, లీడబ్ల్యూ కోక్రాన్

56. ఉన్నత స్థాయి, వివేచనం అవసరమైన బోధనా పర్యాయం?

జ. సిద్ధాంతీకరణం

57. పాఠ్యాంశంలోని ముఖ్య విషయాలను సింహావలోకనం చేయడానికి ఉపయోగించే బోధనా పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

58. విద్యార్థుల పఠనానికి సహాయపడుతూ జ్ఞానానికి అనుబంధ సమాచారాన్ని చేకూర్చడానికి ఉపయోగించే పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

59. విద్యార్థుల్లో అభిరుచులను ఉద్దీపింపజేయడానికి, ప్రేరణ కల్గించడానికి ఏ బోధనా పద్ధతి అనుకూలమైంది?

జ. ఉపన్యాస పద్ధతి

## ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

60. ఓ విషయాన్నిగాని, భావననుగాని ప్రయోగం ద్వారా చేసి చూపించే ప్రక్రియ?

జ. ప్రదర్శన

61. ఉపాధ్యాయుడు-విద్యార్థుల మధ్య పరస్పర చర్య జరిపి విద్యార్థుల్లో పరిశీలనా శక్తి ఏ బోధనా పద్ధతి ద్వారా పెంపొందుతుంది?

జ. ఉపన్యాస పద్ధతి

62. శాస్త్రబోధన ఆసక్తికరంగా, అర్థవంతంగా, వైవిధ్యంగా చేయడానికి ఉపయోగపడే బోధనా పద్ధతి?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

63. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలోని సోపానాలు?

జ. 6

64. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలోని సోపానాల్లో మొదటిది?

జ. పాఠ్య పథకం తయారీ

65. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలోని సోపానాల్లో మూడోది?

జ. పాఠ్య విషయాన్ని ప్రవేశ పెట్టడం

66. 'పర్యవేక్షణ' అనే సోపానం ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో ఎన్నోది?

జ. చివరిది(ఆరోది)

67. విద్యార్థులను మంచి పరిశీలకులుగానూ, ఆలోచనాపరులుగా చేస్తూ, స్వయంగా పరిశోధనలు చేయడానికి తగిన ఆత్మవిశ్వాసం కల్పించడం ఏ పద్ధతి ముఖ్య లక్షణం?

జ. ఉపన్యాస-ప్రదర్శనా పద్ధతి

68. ప్రమాదంతో కూడిన ప్రయోగాలు ఏ పద్ధతి ద్వారా బోధించాలి?

జ. ఉపన్యాస-ప్రదర్శనా

69. ఉపన్యాస-ప్రదర్శనా పద్ధతిలో ఉపాధ్యాయులు చేసే పొరపాట్లపై పరిశోధన చేసిన శాస్త్రవేత్త?

జ. సెల్‌బర్గ్

70. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో ఇమిడియున్న సూత్రం?

జ. మూర్తస్థితి నుంచి అమూర్త స్థితికి

71. ఉపన్యాస ప్రదర్శన పద్ధతి ఓ?

జ. మనో విజ్ఞాన పద్ధతి

72. ఏ పద్ధతిలో విద్యార్థులందరూ సమాన అభ్యసన అనుభవాలను పొందుతారు?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

73. సిద్ధాంతాల నిజనిర్ధారణ ఏ పద్ధతి ద్వారా చేయొచ్చు?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

74. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి, బోధనా విధానం చక్కని ఫలితాలు అందించడానికి చేయాల్సింది?

జ. విద్యార్థులకు ఎక్కువ అవకాశం ఇచ్చి వారి సహకారం తీసుకుంటూ ప్రతి విషయాన్ని వారి నుంచే ప్రశ్నల ద్వారా రాబట్టాలి

## చారిత్రక పద్ధతి

75. ఓ అంశాన్ని బోధించడమేకాకుండా, విద్యార్థులను అసలైన శాస్త్రానుభూతి పొందేలా చేయడం ఏ పద్ధతి ప్రాథమిక లక్షణం?

జ. చారిత్రక పద్ధతి

76. శాస్త్రవేత్తల జీవిత అనుభవాల ద్వారా వారు కనుగొన్న విషయాల గురించి చెప్పి విద్యార్థులను శాస్త్ర పరిశోధన వైపు మరలించే పద్ధతి?

జ. ఉపాఖ్యాన పద్ధతి

77. ఆర్కిమెడిస్ తొట్టిలో స్నానం చేస్తూ సూత్రాన్ని కనుగొన్నది ఏ పద్ధతి ద్వారా బోధించొచ్చు?

జ. ఉపాఖ్యాన పద్ధతి

78. శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించడం వల్ల ప్రయోజనం?

జ. విద్యార్థులకు శాస్త్రం పట్ల అభిరుచి కలిగి శాస్త్రవేత్తల పట్ల గౌరవం పెరుగుతుంది

79. కాంతి స్వభావానికి చెందిన సిద్ధాంతాలను చారిత్రక పద్ధతిలో ఏ పద్ధతి ద్వారా వివరించొచ్చు?

జ. పరిణామ పద్ధతి

80. టెలివిజన్ ఆవిష్కరణను ఏ పద్ధతిలో విద్యార్థులకు వివరించాలి?

జ. చారిత్రక

## అన్వేషణ పద్ధతి(హ్యూరిస్టిక్ పద్ధతి)

81. హ్యూరిస్టిక్ అనే పదానికి సమాన గ్రీకుపదం?

జ. హ్యూరిస్కో

82. హ్యూరిస్కో అంటే గ్రీకుభాషలో?

జ. కనిపెట్టుట లేదా పరిశోధించుట

83. అన్వేషణ పద్ధతిని మొదటిసారిగా రసాయన శాస్త్ర బోధనలో ప్రవేశపెట్టింది?

జ. హెచ్.ఇ.ఆర్మ్‌స్ట్రాంగ్

84. ఏ పద్ధతిలో విద్యార్థులు పరిశోధన ద్వారా జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పొందుతారు?

జ. అన్వేషణ పద్ధతి

85. విద్యార్థుల్లో పరిశీలన, కార్యాకరణ సంబంధాలను కనుక్కోవడం, స్వయంకృత్యం స్వయం శక్తిపై ఆధారపడటం వంటి అలవాట్లను కలిగించే పద్ధతి?

జ. అన్వేషణ/హ్యూరిస్టిక్

86. ఏ పద్ధతిలో విద్యార్థులు సమస్యా పరిష్కారానికి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ పొందుతారు?

జ. అన్వేషణ

87. అభ్యసనా పద్ధతిలో అభ్యాసకున్ని తీర్చిదిద్దడం ఈ విధానం ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నది?

జ. ఎఫ్.డబ్ల్యు.వెస్ట్‌వే

88. ఏ పద్ధతిలో విషయానికుండే ప్రక్రియలకు ఎక్కువ ప్రాధన్యత ఇచ్చారు?

జ. అన్వేషణ

89. అన్వేషణ పద్ధతిని ఓ ప్రధాన విజ్ఞానశాస్త్ర బోధనా పద్ధతిగా ఎవరు అంగీకరించలేదు?

జ. థామ్సన్ రిపోర్టు(1918లో)

90. అన్వేషణ పద్ధతిలో సోపానాలు?

జ. 5

91. ఏ పద్ధతిలో జ్ఞానార్జన ద్వితీయ లక్ష్యంగా పరిగణించారు?

జ. అన్వేషణ

92. అన్వేషణ పద్ధతిలోని మొదటి సొపానం?

జ. సమస్యను గుర్తించడం

93. 'నేర్చుకోవడం' అనే మనోవిజ్ఞాన సూత్రంపై ఆధారపడి ఉండే బోధనా పద్ధతి?

జ. హ్యూరిస్టిక్

94. 'ఇనుము తుప్పుపట్టుట' అనే విషయాన్ని ఏ పద్ధతి ద్వారా బోధించొచ్చు?

జ. అన్వేషణ పద్ధతి

95. శాస్త్రం వాస్తవ ఉద్దేశం అన్వేషణ లేదా పరిశోధన అని అభిప్రాయడింది?

జ. ఆర్మ్‌స్ట్రాంగ్

## ప్రకల్పనా పద్ధతి/ ప్రాజెక్ట్ పద్ధతి

96. ప్రకల్పనా పద్ధతిని వ్యవహారిక సత్తావాదాన్ని అనుసరించి ఎవరు రూపొందించారు?

జ. జ్యాన్ హ్యూయి

97. ప్రకల్పనా పద్ధతిని మొదటిసారిగా ఆచరణలో పెట్టిన విద్యావేత్త?

జ. కిల్‌పాట్రిక్

98. ప్రకల్పన పద్ధతి అంటే సహజ వాతావరణంలో పూర్తి చేసే సమస్యాత్మక ప్రక్రియ అని పేర్కొంది?

జ. స్టీవెన్‌సన్

99. ప్రకల్పన అనేది పాఠశాలలో దిగుమతి అయ్యే నిజజీవిత భాగం అని అన్నది?

జ. బెల్లార్డ్

100. 'అనువైన సహజ పరిసరాల్లో పూర్తి చేసే హృదయపూర్వకమైన, ప్రయోజనాత్మక కృత్య ప్రమాణం' ప్రకల్పన అని పేర్కొంది?

జ. కిల్‌పాట్రిక్

101. ప్రకల్పనా పద్ధతిలో సోపానాలు?

జ. 6

102. ప్రకల్పనా పద్ధతిలోని సోపానాల్లో 'వ్యూహరచన' ఎన్నోది?

జ. మూడోది

103. ప్రకల్పనా పద్ధతిలో ఐదో సోపానం?

జ. మూల్యాంకనం

104. మంచి ప్రాజెక్ట్ లక్షణాలు?

జ. ఉద్దేశం, క్రియాత్మకత, అనుభవం, వాస్తవికత, ప్రయోజనం, స్వేచ్ఛ, పొదుపు, పూర్తి చేయగల్గడం

105. ప్రాజెక్ట్ పద్ధతి ఏ అభ్యసన సిద్ధాంతానికి అనుగుణంగా ఉంది?

జ. థారన్‌డైన్ అభ్యసన సిద్ధాంతం

106. సంసిద్ధతా నియమం, అభ్యసనా నియమం, ఫలిత నియమంపై ఆధారపడి పని చేసే పద్ధతి?

జ. ప్రాజెక్ట్ పద్ధతి

107. డైనమో తయారీ ద్వారా విద్యుత్ ప్రేరణను తెలుసుకోవడం ఏ రకం ప్రాజెక్ట్?

జ. నిర్మాణాత్మక

108. పరిశోధనా ప్రాజెక్ట్‌లు ఎలా నిర్వహించాలి?

జ. ఏదైనా విషయాలను గురించి పూర్తి వివరాలు పరిశీలించి తెలుసుకోవడం

109. ఓ విజ్ఞాన శాస్త్ర సూత్రాన్నిగాని, సిద్ధాంతాన్నిగాని ప్రాజెక్ట్ ద్వారా నిరూపించిన ఆ రకం ప్రాజెక్ట్‌లు?

జ. నిరూపణ ప్రాజెక్ట్‌లు

110. డా.కిల్‌పాట్రిక్ ఏ విశ్వవిద్యాలయానికి చెందినవాడు?

జ. కొలంబియా

111. నిజజీవిత సన్నివేశంలో పథకం ప్రకారం విద్యార్థులు సాధించిన లక్ష్యాత్మక కృత్యమే ప్రాజెక్ట్ అన్నది?

జ. బైనింగ్ అండ్ బైనింగ్

112. విద్యార్థులు తాము గుర్తించిన సమస్యలను విడిగాగానీ, గ్రూపుగాలోగానీ పరిశోధించి పరిష్కారాన్ని కనుగొనే పద్ధతి?

జ. ప్రకల్పనా పద్ధతి

113. ఏ పదార్థంతో చేసిన కప్పు మంచి టీ కప్పుగా పనికొస్తుందో, ఎందువల్లో తెలుసుకోవడానికి ఉపయోగించే ప్రాజెక్ట్?

జ. పరిశోధనా

114. వేర్వేరు పదార్థాలు ఉష్ణాన్ని నిల్వ ఉంచే ధర్మాని పోల్చునప్పుడు ఉపయోగించే ప్రాజెక్ట్?

జ. పరిశోధనా

115. నిరోధాల సూత్రాలను ఏ ప్రాజెక్ట్ ద్వారా నిరూపణ చేయొచ్చు?

జ. నిరూపణ ప్రాజెక్ట్

116. 'కాలాన్ని కొలవడం' ఏ ప్రాజెక్ట్ ఉపయోగించి చేయొచ్చు?

జ. దృశ్య

117. ప్రాజెక్ట్ పద్ధతిలో ఇమిడి ఉన్న సూత్రాలు?

జ. ఆచరణ ద్వారా అభ్యసనం, శాస్త్రం అంద చేయడం, జీవిస్తూ అభ్యసించడం

118. ఏ పద్ధతిని ఉపయోగించి శాస్త్ర విషయాలను అభ్యసించిన విద్యార్థులు ఎదుటి వారి అభిప్రాయాలను గౌరవించడం నేర్చుకుంటారు?

జ. ప్రాజెక్ట్

SAKSHI